24న తిరుమలలో
శ్రీ కుమారధార
తీర్థ ముక్కోటి




వివరాలు 3 లో


# సూర్య

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 19 ఫిబ్రవరి 2024 | పేజీలు 8






### శ్యామల ఫారెస్ట్‌లో

## ఏనుగు మృతి

**గత నెల రోజుల క్రితం మృతి చెందిన ఏనుగు**

**దుర్వాసన రావడంతో తెలుసుకున్న పశువుల కాపర్లు**

**ఏనుగు మృతి పై కారణం తెలియ రాలేదు**

**పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలుపుతాం**

**అటవీ ప్రాంతంలోని పోస్టుమార్టం చేసిన వైద్యులు**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్యామల ఫారెస్ట్ నాగపట్ల వెస్ట్ బీట్‌లో ఓ ఏనుగు గత నెల రోజుల క్రితం మృతి చెందడంతో దుర్వాసన వస్తుండడంతో పశువుల కాపరులు ఏనుగు మృతి చెందినట్లుగా గుర్తించారు. సమాచారాన్ని అటవీశాఖ అధికారులకు అందించారు. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటన స్థలం చేరుకొని పరిశీలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు నెలలుగా చంద్రగిరి మండలం ఎల్లంపల్లి, చిన్న రామపురం, కూచివారిపల్లి, శేషాపురం, భీమవరం గ్రామాల్లో ఏనుగులు దాడులు నిర్వహిస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భయాందోళన చెందుతున్నారు. ఏనుగుల భయంతో స్థానికులు ఎవరు అటవీ ప్రాంతానికి వెళ్ళలేదు. కుచువారి పల్లికి మూడు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఏనుగు మృతి చెందింది. ఎవరు చూడకపోవడంతో బాగా కుళ్లిపోయింది. గత నాలుగు రోజులుగా ఏనుగులు రాకపోవడంతో శనివారం కొంతమంది పశువుల కాపరులు తమ పశువులను తీసుకెళ్లారు.

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**

మిగతా 2లో


## తిరుపతి శ్రీ గోవిందరాజు స్వామి తెప్పోత్సవాలు



### శ్రీకాళహస్తిలో రాజకీయ ఎత్తుగడలు

## టిక్కెట్ల కోసం ఇక్కట్లు





**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నికలు మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగం శ్రీకాళహస్తిలో రెండు రోజుల క్రితం ముగ్గురు జడ్పీటీసీలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది, వైసిపి, టిడిపి మ్యాచ్ ఫిక్సింగ్ లో భాగమని పలువురు చర్చించుకుంటూ ఉన్నారు, సుధీర్‌కి టికెట్ వస్తే ఇక్కడ వైసిపి గెలుపు చాలా సులువు అవుతుందని అందరికీ తెలిసిందే ఇప్పుడున్న పరిస్థితుల్లో సుధీర్‌కి టికెట్ రావడం చాలా కష్టం అని వివిధ సర్వే లు చెబుతున్నాయి, కొంతమందిని సుధీర్ ఆధ్వర్యంలో టిడిపిలో పంపితే సుధీ ర్ కి టిడిపి టికెట్ అవకాశాలు మెరుగవు తుందని ఒక అంచనా. గతంలో 2019 నుంచి టిడిపి వాళ్లకి ఏమైనా ఇబ్బంది వస్తే సుధీర్ వాళ్ళని వైసీపీ లోకి వెళ్ళండి అని అక్కడ మీ పనులు చేసు కోండి మళ్ళీ ఎలక్షన్స్ ముందు వచ్చేయండి అని చెప్పడం జరిగింది, ఇప్పుడు అలా చేరిన వాళ్ళే వైసీపీ నుంచి టిడిపికి రావడం జరిగింది, దీని ఫలితంగా వైసీపీ ఓట్ బ్యాంక్ ఏ మాత్రం దెబ్బ తినే అవకాశం లేదు ఇంకా కూడా కొంతమంది దశలువారీగా చేరుతారు, వరంతా 2019 ఎలక్షన్ లో వైసీపీ ఓటమి కోసం పనిచేసిన వాళ్లే ఒక వారం క్రితం ఇప్పుడు వలస వెళ్లిన వాళ్ళకి కొంత రావాల్సిన మొత్తం కూడా వైసిపి వాళ్ళు సమ కూర్చినట్లు తెలుస్తుంది. టిడిపి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు వదిలి వెళ్లిన వాళ్లు ఇప్పు డు రూలింగ్ వస్తుంది అని తెలుసుకొని వసు _న్నారు అని టిడిపి క్యాడ ర్లో చాలా నిరుత్సాహం రగులుతుంది, వైసీపీలో మొదటి నుంచి కష్టపడిన కార్యకర్తలు నాయకులు కూడా వారు వల్ల చాలా అన్యా యం జరిగిందని ఆ పార్టీలో కూడా చాలా నిరుత్సాహం ఉంది. 2019 లో వైసీపీ రూలింగ్ వచ్చిన వెంటనే తనకు ముఖ్యమైన అనుచరులని రూలింగ్ పార్టీకి వెళ్లి పదవులు ఆర్థిక లబ్ధి పొందేలా చూసుకున్నారు. గతంలో గోపాలకృష్ణారెడ్డి కూడా ఇదే పద్ధతిని అనుసరించారు నిజమైన టిడిపి భక్తులు బొజ్జల కుటుంబానికి బలి అయిపోవాల్సిందే అని టిడిపి అభిమా నులు బాధపడుతున్నారు.

మిగతా 2లో

### మనోడికి.

## టికెట్ కన్ఫర్మ్ అయిందా ?


**ఆ పార్టీ వారు ఈ పార్టీ లోకి దూకుతున్నారట**

**పెద్దోళ్ళు చేస్తే తప్పు లేదంట రా...**

**మొదలైన రచ్చబండ రాజకీయాలు**

రేయ్ మచ్చా.. మన పార్టీ నాయకుడికి టికెట్ కన్ఫామ్ అయిందని ఫోన్ వచ్చింది. అతనికి ఈసారి పని చేద్దాం రా.. లేదు మచ్చ ఈసారి కలసికట్టుగా పనిచేసే ఆ అభ్యర్థిని ఓడిద్దాం రా.. ఓపిక పట్టు రా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు నోరు తెరవద్దు. తదుపరి నిర్ణయం తీసుకుందాం. ఇటువంటి మాటలు ప్రతి గ్రామంలో రచ్చబండల వద్ద నిత్యం జరుగుతున్నాయి. రాష్ట్రంలో కొన్ని రోజుల్లో ఎన్నికలు జరిగే సమయం ఆసన్నం కావడంతో రచ్చబండ రాజకీయాలు మొదలయ్యాయి. ఒక పార్టీ నుండి మరొక పార్టీకి అభ్యర్థులు జంపులు చేస్తుండడంతో ప్రజలు ఆసక్తికరంగా మాట్లాడుకుంటు న్నారు. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు ప్లేట్లు పెరయిస్తుంటే మనం మాత్రం ఎందుకు ఒకరినే నమ్ముకోవాలి అంటూ రచ్చబండల వద్ద వాదనలు జరగడం పరిపాటయిపోయింది. ఎక్కడ చూసినా ఎన్నికల హడావుడి ఉందనడంలో సందేహం లేదు. ఒకపక్క అభ్యర్థుల ఖరారు కానప్పటికీ, ముందుగానే అంచనాలు వేసుకుని ఫలానా అభ్యర్థికే మద్దతు ప్రకటించాలని రచ్చబండల వద్ద వాదోపవాదాలు చేసుకోవడం విచిత్రంగా మారుతోంది. కొన్ని కొన్ని సందర్భాల్లో వాగ్ వివాదాలు చోటు చేసుకోవడం, చివరికి ఘర్షణలు సైతం తలెత్తే ప్రమాదాలు తప్పడం లేదని పలువురు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం మొదలైందని చెప్పవచ్చు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**






## రంకె లేసిన పోట్ల గిత్తలు

**దుమ్ము లేపి దమ్ము చూపిన యువకులు...ఎద్దులు దూకుడుకు బెంబేలెత్తిన యువకులు**

**జనసముద్రంగా మారిన మచ్చారెడ్డిపల్లి గ్రామం,,**

**మచ్చారెడ్డిపల్లి గ్రామంలో అంబరాన్ని అంటిన పశువుల పండుగ,,**

**రామచంద్రాపురం,మేజర్ న్యూస్**

రంకులేసిన కొడెగిత్తల కొమ్ములొంచాలంటే.. కొడెగిత్తంత పౌరుషం ఉండే కుర్రాళ్ళకే అది సాధ్యం. సంక్రాంతి వచ్చిందంటే ఊర్లలో కుర్రాళ్ళ జోరు చూడాల్సిందే. మచ్చారెడ్డిపల్లి గ్రామంలో జల్లికట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. పశువుల కాపర్లు ముందుగా తమ తమ పశువులను,కోడె గిత్తలను దొడ్లలో ఉంచి కొమ్ములకు అందంగా రంగులు వేశారు. చెక్కలతో పట్టీలను తయారు చేయించి రంగు పేపర్లతో తమ అభిమాన పార్టీ నాయకుల ఫోటోలతో జండాలతో ప్రభలు తయారు చేశారు. చురుకు గా పరిగెత్తగలిగే పశువుల కొమ్ములకు చక్కపట్టిలను గట్టిగా ముడివేశారు.

మిగతా 2లో

# వైసిపి పిలిచి గౌరవాన్నిచ్చింది ...టిడిపి వాడుకొని వదిలేసింది



## వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గం వారిని పిలిచి గౌరవాన్ని కల్పించారని,తమ సామా జిక వర్గ ఓట్లను వాడుకొని టిడిపి వదిలేసిందని చంద్ర బాబుపై ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్ర హ్మణ్యం ఆగ్రహం వ్యక్తం చేశా రు.ఎమ్మెల్సీ కార్యాల యంలో ఆ దివారం వన్నెకుల క్షత్రియ ఆత్మీ య సమావేశం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం అ ధ్యక్షతన జరి గింది. ఈ సమావే శానికి ఏర్పేడు మండలానికి చెందిన వన్నెకుల క్షత్రియ సామా జిక వర్గం నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.నలభై ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన సామాజిక వర్గం వ న్నెకుల క్షత్రి యులేనని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఓట్లతో గద్దెనెక్కిన టీడీపీ వన్నెకుల క్షత్రియులను బానిసల్లాగా వాడుకుని అవమానాలకు గురిచేశార న్నారు. అందుకు నిదర్శనమే డాక్టర్ సిపాయి సుబ్ర మణ్యం, మాజీ ఎమ్మెల్యే మునిరామయ్య అని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వన్నెకుల క్షత్రి యులను గుర్తించి కుప్పంలో భరత్‌కుమార్‌కి, తిరు పతిలో డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంని పిలిచి ఎమ్మెల్సీ పద వులు కట్టబెట్టి గౌరవం ఇచ్చారని చర్చించు కు న్నారు. వన్నెకుల క్షత్రియ సామాజిక వర్గం వారిపై నమ్మకంతో పదవులు, పథకాలు, గౌరవాన్ని కల్పించిన వైఎస్సా ర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మ రోసారి ముఖ్యమంత్రిని చేయటం, బియ్యపు మధు సూదన రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తీర్మానిం చారు. ఈ సమావేశంలో వన్ని రెడ్డి సంఘం నేతలు బాలాజీ వడ్లతంగల్ బాలాజీ రెడ్డి, బజాజ్ మురళి, గురువారెడ్డి, జనార్దన్, రామచంద్ర రెడ్డి, చంద్రారెడ్డి వన్నెకుల క్షత్రియ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్యామల ఫారెస్ట్‌లో ఏనుగు మృతి

దుర్గంధమైన వాసన రావడంతో, పశువుల కాపరులు వెళ్లి పరిశీలించగా ఏనుగు మృతి చెందినట్లుగా ఎముకలు, ఇతర శరీరంలోని అవయాలు కనబడడంతో సమాచారాన్ని అట్టివేశాక అధికారులకు అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అట్టివిశాఖ అధికారులు శేషాచల అడవి బాకరాపేట రేంజి నాగపట్ల అటవీ ప్రాంతంలో ఏడాది వయసుగల ఓ ఏనుగు పిల్ల మృతి చెందింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కుంబింగ్ నిర్వహిస్తున్న అటవీశాఖ సిబ్బంది ఆదివారం ఉదయం ఏనుగు మృతి చెంది ఉండడాన్ని గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు ఏనుగు మృతికి గల కారణాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్పాడ్ డీఎఫ్ఓ శివకుమార్ తిరుపతి డిఎఫ్ఓ, భాకరాపేట ఎఫ్ఆర్ఓ దత్తాత్రేయ, ఎస్ వి జూ పార్క్ వైద్యులు అధికారులు సంఘటన స్థలం చేరుకుని పరిశీలించారు. ఏనుగు మృతి గల కారణాలు తెలియ రాలేదు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ గత పది రోజులుగా 10 ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయని ఏదైనా ప్రమాదంలోని ఏనుగు పిల్ల మృతి చెంది ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల ముందు ఏనుగు మృతి చెంది వుం టుందన్నారు.ఎస్వీ జూలాజికల్ పార్క్ నుంచి వెటర్నరీ డాక్టర్లను పిలిపించి పంచనామా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం రిపో ర్ట్ రాగానే పూర్తి వివరాలు తెలుపుతామని మీడియాకు తెలి పారు.

# ఆటోబోల్తా-ఆరుగురికి గాయాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్** :మండలంలోని గడ్డంవారి పల్లి గ్రామపంచాయతీ పెద్దకమ్మపల్లికి చెందిన దిన సరికూలీలు చింతచెట్లు ఫలాలు కోయడానికి పెద్దకమ్మపల్లి నుండి ఏ.పి.03 టి.సి 4503 నెంబరు గల ఆటోలో దాదేపల్లి వద్దకు కూలిపనులు చేసుకోవ డానికి ఉదయం 9 గంటలకు బయలుదేరాలు గ్రా మం నుండి కొంతదూరం వెళ్ళే సరికి ఒకమలుపులో వేగంగా వెళ్తున్న ఆటో అదుపుతప్పి ఎదురుగా ఉన్న సూచిక బోర్డును తప్పించబోయి ప్రక్కనే గల కాలువలోకి ఎగిసి పడింది.అందులో గల ఆర్ నరసింహులు (50)కు కుడి చెయ్యి భుజం విరిగినది,శం కరమ్మ (45)కు మొహం పైన తగిలింది.లక్ష్మమ్మ(60)కు చెవ్వ తగిలింది.గుర్రమ్మ(70)కు కన్ను తగిలింది. నారాయణమ్మ(65)కు తల తగిలింది,కుడిచెయ్యి విరిగినది. డ్రైవర్ మసాయిద్(25) నుదిటి మీద తగిలింది.చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్సకోసం మదనపల్లి ఆసుపత్రికి 108 వాహనంలో చిట్టిబాబు, చిరంజీవి తరలించారు.

# బీసీల నాయకత్వాన్ని బలపరుచుకోవాలి

## బీసీ ఆత్మగౌరవ సభలో కేసన శంకరరావు పిలుపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**రాష్ట్రవ్యాప్తంగా బీసీ స్థానాలు ఉన్నచోట నాయకత్వాన్ని బలపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. పాకాల మండలం కే.వడ్డేపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసన శంకరరావు హాజరై మాట్లాడారు. దశాబ్దాలుగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను బీసీలు సంపూర్ణంగా అనుభవించనియ్యకుండా అల్పసంఖ్యాక సామాజిక వర్గానికి చెందిన వారే రాజ్యాధికారాన్ని అనుభవిస్తూ దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను అణగదొక్కుతు న్నారు. ఇకనైనా బీసీ సా మాజిక వర్గానికి చెందిన వారందరం ఐక్య నిర్ణయానికి వచ్చి, బీసీల సత్తాచాటాల్సిన అవసరం అనివార్యమన్నారు. ఈ సందర్భంగా పాకాల మండలం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పోలకల సుబ్రహ్మణ్యం ఎంపిక చేశారు. అయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు తగిన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ బీసీల ఆత్మగౌరవ సభ వేదికగా ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బి.సిలకు ప్రత్యేక చట్టాల అమలు కోసం పోరాడతామని, అన్యాయాలకు పాల్పడకుండా కాపాడుతామని, బీసీల ఏ సమస్య అయిన కలసి తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల యువత అధ్యక్షులు గా పొలకల గంగులయ్య, ప్రధాన కార్యదర్శి సోంపల్లి సురేష్, సెక్రటరీ నక్కల సురేంద్ర, దేరంగుల సుబ్రమణ్యం నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో బి.సి సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ రఘుపతి, జిల్లా బీసీ సంఘం నాయకులు సోమశేఖర్ ఆచార్య, చంద్రగిరి బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు జగదీశ్వర్, రాయల సీమ విద్యార్థి సంఘం అధ్యక్షులు వాసు, పొలకల రమణ, మునిరాజు, మురళి, యన్.రామూర్తి, వి.పురుషోత్తం, మునస్వామి, మురగయ్య పాల్గొన్నారు.

# రంకె లేసిన పోట్ల గిత్తలు



కోడెగిత్తలకు నూతన వస్త్రాలు పెద్దపెద్ద చెక్క పలకలు ప్రభలతో అలంకరించి దొడ్లో పూజలు చేశారు. నడి వీధిలో ఒకచోట నీళ్ల పోసి అల్లిని నిర్ణయించారు. పశువులను ఒడిసిపట్టి పలకలను చేజిక్కించుకోవడానికి పలు మండలాల నుంచి వేలాదిమంది యువత తరలివచ్చారు గ్రామ పెద్దలు అల్లివద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఒక్కొక్క గడ్డి నుంచి పశువులను వదులుకుంటూ యువకులు ముందు దారి చూపుతూ పరిగెత్తుతూ ఉంటే పశువుల వెనుక వైపు నుంచి డబ్బులతో బెదిరిస్తూ పశువులను బెదిరించారు వేగంగా దూసుకు వస్తున్న పశువులను ఒడిసి పట్టుకోవడానికి యువత కసి కసిగా ముందుకురికారు ఈ ప్రయత్నంలో కొంతమంది పశువుల వరవడికి తట్టుకోలేక కిందపడి గాయాల పాలయ్యారు. కొందరు సాహసించి పశువులను ఒడిసి పట్టుకొని వాటితో పాటు కొంత దూరం పరిగెత్తి నిలువరించి చక్కపట్టిలను చేజిక్కించుకొని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కేరింతలు కొట్టారు. గాయాల పాలైన వారికి గ్రామంలో ప్రథమ చికిత్స అందించారు. చురుకుగా పరిగెత్త కలిగిన కోడెగిత్తలకు విలువైన నగదు బహుమతులు కూడా ప్రకటించారు. కొన్ని కోడె గిత్తలను వదిలిపెట్టిన వాటి మీద చేయి వేయడానికి యువకులు భయపడి వెనుకడుగు వేయడం గమనార్హం. మొత్తం మీద జల్లికట్టు సంబరాలను తిలకించడానికి వేలాదిమంది మచ్చారెడ్డిపల్లి గ్రామానికి తరలిరావడం భవనాలపై చెట్ల పైన కూర్చొని సంబరాలను తిలకిస్తూ ఆస్వాదించడం చెప్పుకోదగ్గ విషయం.



# తిరుపతి టిడిపిలో తీవ్రమైన వర్గ పోరు

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**





తిరుపతి టిడిపిలో వర్గ పోరు తీవ్ర స్థాయికి చేరింది. నియోజక వర్గం ఇంచార్జి మున్నూరు సుగుణమ్మ, పార్లమెంటు అధ్యక్షుడు జి నరసింహ యాదవ్ ఢీ అంటే ఢీ అనేలా ప్రవర్తిస్తున్నారు. శుక్రవారం రాజధాని ఫైల్స్ సినిమా గూర్చి రెండు వర్గాలు వేరు వేరుగా ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఒకే అంశంపై ఇద్దరు నేతలు విడివిడిగా సమా వేశం ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. వీరిద్దరి మధ్యా తొలినుంచి వర్గపోరు కొనసాగుతున్నది. ఇప్పుడు క్లైమాక్స్ కు వచ్చింది. నగరంలోని టిడిపి నాయకులు రెండు వర్గాలుగా విడిపోయారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్టు సాధనే లక్ష్యంగా రెండు వర్గాలుగా విడిపోయి ఆధిపత్యం నిరూపించుకోవడానికి పోటీ పడుతున్నారు. అయితే ఈ ఆధిపత్య పోరు కారణంగా పార్టీ ఎక్కడ నష్టపోవాల్చి వస్తుందోనని పార్టీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అసలే తిరుపతి సిటు మీద జనసేన, బీజేపీ కన్ను వేశాయి. ఇరు పార్టీలు తిరుపతి కోసం పోటీ పడుతున్నారు. కావున పార్టీ అంతర్గత కుమ్ములాటల కారణంగా చంద్రబాబు ఈ సీటును జనసేన లేక బీజేపీకి కేటాయించే అవకాశాలు ఉన్నాయని ఆవేదన చెందుతున్నారు. అల్ జరిగితే పార్టీకి అపార నష్టం జరుగుతుందని భయపడుతు న్నారు.సుగుణమ్మ గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి భూమన కరుణాకర్ రెడ్డి చేతిలో కేవలం 708 ఓట్ల తేడాతో ఓడిపో యారు. కాబట్టి ఈ ఎన్నికల్లో టికెట్టు వస్తే సులభంగా గెలుస్తానని అంటున్నా రు. అయితే మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో ఆమె మనవరాలు కీర్తన కార్పొరేటర్ గా పోటీ చేసి ఓడిపోయారు. దీనితో ఆమె సమర్థతపై అధిష్టానానికి అనుమానం వచ్చింది. ఈ నేపథ్యంలో ఆమె సామాజిక వర్గానికి చెందిన ఊకా విజయకు మార్, కోడూరు బాలసుబ్రమణ్యం, జె బి శ్రీనివాస్ తదితరులు ఆమెను కాదని టికెట్టు కోసం ప్రయత్నం చేస్తున్నారు. వీరికి నరసింహ యాదవ్ మద్దతు ఇస్తున్నా రు. కాగా పార్టీ ఏర్పడినప్పటి నుంచి పార్టీకి సేవలు చేస్తున్న తనకు టికెట్టు ఇవ్వాల ని నరసింహ యాదవ్ పట్టు పడుతున్నారు. సుగుణమ్మ వ్యతిరేకులు ఆయనకు మద్దతు ఇస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో కూడా నరసింహ యాదవ్ టికెట్టు కోసం ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. ఇప్పుడు టికెట్టు ఇస్తే గెలుస్తానని అంటున్నారు. అయితే తన కుటుంబ సభ్యులను ఇద్దరినీ కార్పొరేటర్ లుగా పోటీ పెట్టి వారిని గెలిపించుకోలేక, ఘోరంగా ఓడిపోయారు. దీనితో ఆయన పైన కూడా చంద్రబాబుకు నమ్మకం కలగడం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో కొత్త అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తున్నట్టు తెలిసింది. ఇదిలా ఉండగా పొత్తులో భాగంగా తిరుపతి స్థానం కోసం బిజెపి, జనసేన పట్టు పట్టే అవకాశం ఉందంటున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆ పార్టీలలో ఒకరికి కేటాయించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. బిజెపి టికెట్టు కోసం భానుప్రకాష్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. జనసేన టికెట్టును డాక్టర్ హరిప్రసాద్, కిరణ్ రాయల్ ఆశిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతున్నది.

## 24న తిరుమలలో శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి



**తిరుమల మేజర్ న్యూస్,..** తిరుమలలో ఫిబ్రవరి 24వ తేదీన కుమారధార తీర్థ ముక్కోటి ఘనంగా జ రుగనుంది. ఈ పర్వదినాన భక్తులు తీర్థ స్నానమా చరించి, దానధర్మాలు చేసి స్వామివారిని దర్శించు కుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ కుమారధార తీర్థంలో స్నానమాచరించడాన్ని భక్తులు ప్ర త్యేకంగా భావిస్తారు. వరాహ, మార్కం డేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు. శ్రీవేంకటేశ్వరస్వామివారు ప్రత్యక్షమై "ఈ వయసులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏంచేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులి చ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమాచరించగా 16 ఏళ్ల నవ యువకుడిగా మా రిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్య ంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధా ర' అనే పేరు వ చ్చింది.పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోకం సేనాధిపతి కుమారస్వామి రాక్ష సుడైన తారకాసురుడి సంహారం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నాన మాచరించి శాపవిమోచనం పొందాడు. సాక్షాత్తు కుమారస్వా మివారు స్నానం చేయడం వల్ల ఈ తీరానికి 'కు మారధార' అనే పేరు స్థిరపడింది.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల మేజర్ న్యూస్...** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ నటి ఆషికా రంగనాథ్., తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ బన్మూరి వెంకట నర్సింగా రావులు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో విరికి వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## "డేటా సైన్స్‌లో యాదృచ్ఛిక నమూనాలు



**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్ ,.యూనివర్శిటీకి చెందిన స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థులు సంయుక్తంగా 18-19, ఫిబ్రవరి 2024 మధ్యకాలంలో ప్రొ.జి.ఎస్.శంకరనారాయణన్ జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 17-20, 2024 లో అంతర్జాతీయ వర్క్‌షాప్ "డేటా సైన్స్‌లో యాదృచ్ఛిక నమూనాలు" భాగంగా"గణాంకాలు డేటా సైన్స్‌లో ఇటీవలి పురోగతి" అనే అంశంపై తో జాతీయ సదస్సును నిర్వహించారు.డాక్టర్ ఎం శివ పార్వతి, హెడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాన్ఫరెన్స్ పరిధిని హైలైట్ చేస్తూ స్వాగత ప్రసంగం చేశారు. డా.ఆర్.విష్ణు వర్ధన్, అసోసియేట్ ప్రొఫెసర్ పాండిచ్చేరి విశ్వవిద్యాలయం మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సదస్సు యొక్క ఆవశ్యకతను తెలియజేసారు .గణాంకాలు అనుబంధ ప్రాంతాల మధ్య ఇంటర్‌ఫేస్ ఉండాలని పేర్కొన్నారు. క్లినికల్ ట్రయల్స్, ఎపిడెమియాలజీ పబ్లిక్ హెల్త్ పరిశోధనలో బయోస్టాటిస్టిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని బయోటెక్నాలజీ విభాగం అధిపతి సహ ఆర్గనైజర్ ప్రొఫెసర్.పి.జోష్న వ్యక్తం చేశారు.ఇంటర్నేషనల్ బయోమెట్రిక్ సొసైటీ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్.పి.వెంకటేశన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణాంక నిపుణులు సంప్రదాయ గణాంకాలకు అతీతంగా అవసరమైన ప్రాథమిక అంశాలను పరిశీలించాలని సూచించారు. అన్ని మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లు స్టాటిస్టిక్స్ యొక్క సైద్ధాంతిక భావనలపై ఆధారపడి ఉన్నా యని కూడా అతను చెప్పాడు.తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోని సైన్స్ డిపార్ట్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ అల్లాడి మోహన్ ప్రారంభోపన్యాసం చేసి, ఉన్నత-నాణ్యతతో కూడిన పరిశోధనను నిర్వహించడానికి అవసరమైన సాధనాలు మరియు పద్ధతులను హైలైట్ చేశారు మరియు అర్థవంతమైన పూర్తి నిర్ణయాన్ని రూపొందించాలని స్పష్టంగా పేర్కొన్నారు. అలాగే, సదస్సు యొక్క థీమ్‌గా "క్లినికల్ ట్రయల్స్‌లో బయో-స్టాటిస్టిక్స్ పాత్ర" అనే ఎంపిక, సముచితమైన మరియు అసాధారణమైన సంబంధిత అంశాన్ని ఎంచుకున్నందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు.ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య వక్త అమెరికాలోని జార్జియాకు చెందిన ప్రొఫెసర్ ఆర్ని ఎస్ఆర్ శ్రీనివాసరావు గణాంకాలు అనుబంధ రంగాలలో సాధించిన విజయాలకు ప్రసిద్ధి చెందారు. డేటా యొక్క అనిశ్చితి కారణంగా గణాంకాల పాత్ర ఏర్పడిందని మరియు గణన మరియు అంచనా యొక్క పాత్ర %ఽ% ప్రాముఖ్యతను వివరించాడు. ఇంకా అతను స్టాటిస్టిక్స్ రంగంలో కదిలే సంగటులు మార్కోవ్ చైన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యు.రామమోహన్, పోలీసు సూపరింటెండెంట్, ఇంటెలిజెన్స్, విజయవాడ, గణాంకవేత్తగా తన అనుభవాలను పంచుకున్నారు మరియు ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో కూడా దాని ఉపయోగాలను వివరించారు. అలాగే అతను డేటా సైన్స్‌లో స్టాటిస్టిక్స్ పాత్రను నొక్కి చెప్పాడు మరియు స్టాటిస్టికల్ కాన్సెప్ట్‌లు మరియు డేటా సైన్స్ అల్గారిథమ్‌ల మధ్య ఇంటర్‌ఫేస్‌ను స్పష్టంగా వివరించాడు.ఎస్.వి యూనివర్శిటీ స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థులు, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులు అయిన మిస్ జాహ్నవి మిస్ ప్రియాంక విద్యార్థులకు బంగారు పతకాలను ప్రకటించారు

## కుంట్రపాకం వద్ద పోరాటాల ద్వారానే పేదలకు ఇల్లులు వేపిస్తాం

### -ఇల్లు లేని పేదలపై పోలీసుల దౌర్జన్యం నశించాలి...సిపిఐ నాయకులు డిమాండ్

**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్)** కుంట్రపాకం వద్ద ఇల్లు లేని నిరుపేదలకు పోరాటాల ద్వారానే ఇల్లు వేపిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు జిల్లా కార్యదర్శి పి. మురళి అన్నారు.ఆదివారం ఉదయం పది గంటలకి బైరాగి పట్టెడ సిపిఐ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఎన్.శివ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ రామానాయుడు,పి మురళి మాటాడుతూ కుంట్రపాకం వద్ద 612 సర్వేనెంబర్ లో గల భూమి తిరుపతి రూరల్ ప్రజలకు అనుగుణంగా ఉంటాదని ప్రభుత్వం పేదలకు ఇల్లు లు ఇవ్వడానికి క్లీన్ చేస్తే కొంత మంది కబ్జా దారులు అడ్డుకోవడంతో ప్రభుత్వ అధికారులు వెనుతిరిగారని దుయ్యబట్టారు.ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం భూముల కేటాయిస్తే ఆ భూములన్నీ వివాదాల మధ్య నడుస్తుంటే పేదల ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి పేదలతో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేస్తే పోలీసు యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని దౌర్జన్యంగా పేదలను భయభ్రాంతులను చేసి అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు. భూ కబ్జా దారుల పైన చర్యలు తీసుకోకుండా పేదల పైన రెవెన్యూ పోలీస్ యంత్రాంగం ప్రతాపం ఏమిటని వాపోయారు.అదే భూముల్లో వివిధ రూపాలలో పోరాటాల ద్వారానే పేదలకు కచ్చితంగా భూమి పంచుతామని ఎన్ని కేసులు పెట్టినా ఎదిరించి పేదలకు ఇల్లు వేపిస్తామని హెచ్చరించారు.ఇల్లు లేని నిరుపేదలతో రేపు ఉదయం 10 గంటలకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అర్జీలు ఇవ్వడం జరుగుతుందని తెలపారు.నిన్న పేద ప్రజలపై పోలీసులు దౌర్జన్యం చేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు ఎన్.శివ,కేవైరాజా,ఎండి రవి,పద్మనాభరెడ్డి,బండి చలపతి,ఉదయ్ కుమార్,రామకృష్ణ,ఆర్ బలరాం ,ప్రసాద్, జింక నాగరాజు,సిహెచ్.శివ, కాలయ్య పాల్గొన్నారు.

## వాలంటీర్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్లు - ఎమ్మెల్యే వెంకటేగౌడ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్ :** గ్రామ వాలంటీర్లే వైకాపా బ్రాండ్ అంబాసిడర్లని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. స్థానిక పెద్దపంజాణి మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ అమలుకాని విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో సచివాలయ , వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకు న్నా న్నారు. కరోనా సమయంలో వాలంటీర్ల సేవలు మరువరానివని వారి సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిని ప్రోత్సహించే దిశగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించి, ప్రోత్సాహక నగదును పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి మండలంలోని వాలంటీర్లను శాలువలతో సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికలలో వాలంటీర్లు వైకాపా గెలుపుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ప్రతి క్లస్టర్ లోనూ వైయస్సార్ ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి వారు పొందిన ప్రయోజనాలను మరియు వివిధ సంక్షేమ పథకాలను వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత వాలంటీర్లు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఎంపీపీ రెడ్డెప్ప, జడ్పీటిసి సుష్మ కీర్తి, వైస్ ఎంపీపీలు జీడి బాబు, అంజమ్మ, మండల కన్వీనర్ బాగారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు సంపల్లి బాబు, మాజీ అధ్యక్షుడు శంకరప్ప, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం(మేజర్‌న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో కార్వేటినర్ కి చెందిన ముని ప్రసాద్ లక్ష్మీ దంపతులు లేట్ శ్రీనివాసులు వారి జ్ఞాపకార్థం కోసం వృద్ధులకు అన్నదానం మరియు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ వృద్ధాశ్రమ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. బాలకృష్ణ, గురుస్వామి, మధు కుమార్ పాల్గొన్నారు.

## కారు బోల్తా వ్యక్తి మృతి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని సుగాలి మిట్ట వద్ద ఆదివారం వేకువజామున కారు బోల్తాపడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి, బెంగళూరు గరుడాచార్యపాలెంలో నివాసము ంటున్న మునెప్ప కుమారుడు ధృవరాజు (44) సొంత పనులపై శనివారం రాత్రి పుంగనూరుకు చేరుకున్నాడు. పనులు ముగించుకుని ఆదివారం వేకువజామున మదనపల్లికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు మార్గమధ్యలో సుగాలి మిట్ట వద్ద రోడ్డు పక్కన గోడను ఢీకొని కారు బోల్తాపడటంతో ధృవరాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరుకు తోట దగ్ధం-ఆస్తి నష్టం



చెరుకు పంటను కోల్పోయిన రైతులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఆరుగాలం కష్టపడి సాగు చేసిన చెరుకు పంట చేతికి అందే సమయంలో అగ్నికి ఆహుతి కావడం పట్ల బాధిత రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బాలుపల్లి గ్రామానికి చెందిన జగన్నాథరెడ్డి, నాగిరెడ్డి చెరుకు పంట ఆదివారం అగ్నికి దగ్ధమైందని రైతులు తెలిపారు. ఉన్నట్లుండి పంట పొలంలో మంటలు వ్యాపించడంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ చెరుకు పంట కాలిపోయిందని బాధిత రైతులు తెలిపారు. సుమారు లక్ష రూపాయల పైగా పంట నష్టం వాటిలినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వ పరంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## టి.ఎస్ గెజిటెడ్ ఆఫీసర్స్ ప్రెసిడెంట్‌ను కలిసిన ఓబీసీ నాయకులు

రేణిగుంట మేజర్ న్యూస్: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.బి కృష్ణ యాదవ్ ను కలిసి సన్మానించిన ఓబిసి నాయకులు. శనివారము తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి దర్శనార్థం రేణిగుంట రేణిగుంట రైల్వే స్టేషన్ కు చేరుకున్న ఆయనకు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సన్మానించి అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెక్రటరీ ఏవి రమణ,సిడబ్ల్యూసీ మెంబర్ ఎంపీ యాదవ్,సతీష్, తిలక్,గణేష్ రెడ్డి తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



## 25న కూపుచంద్రపేట ఉత్సవం

**తిరుపతి,మేజర్ న్యూస్ ...**శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలోని స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఫిబ్రవరి 25వ తేదీన కూపుచంద్రపేట గ్రామానికి ఊరేగింపుగా తీసు కెళ్లనున్నారు. శ్రీసీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవమూర్తులు ఉదయం 6 గంటలకు ఆలయం నుండి ఊరేగింపుగా బయల్దేరి తిరుపతికి 8 కిలోమీటర్ల దూరంలో గల కూపుచంద్రపేటకు ఉదయం 9.30 గంటలకు చేరుకుంటారు. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరు మంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు ఊంజల్ సేవ, సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం నిర్వహించి, తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ఉదయం, సాయంత్రం జరిగే స్వామివారి ఊరేగింపులో టీటీడీ హిందూధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు

### 22న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 22వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఫిబ్రవరి 22న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

### మహా కుంభాభిషేకం మహోత్సవంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్



**ఐరాల, మేజర్‌న్యూస్:**పూతలపట్టు మండలం, అయ్యప్పగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి(గుండు ఆలయం) మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ మహా కుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించి ఆశీర్వాదం అందుకుని, స్వామి వారి తీర్థప్రసాదాలను డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలికిరి మురళిమోహన్ మాట్లాడుతూ.. గ్రామస్తులు అందరు కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం(గుండు ఆలయం)ను నిర్మించడం సంతోషదాయకమని, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా పూతలపట్టు నియోజకవర్గం ప్రజలపై ఉండాలని డాక్టర్ కలికిరి మురళిమోహన్ ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షులు చంద్రమౌళి, తవణంపల్లె క్లస్టర్ ఇంఛార్జ్ ఎం.ఆర్.సి.మోహన్ నాయుడు, మాజీ జెడ్పిటీసిలు వెంకటేష్ చౌదరి, కోదండయ్య, స్థానిక నాయకులు హిమగిరి నాయుడులతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### లాడ్జి యజమానులకు యాత్రికులకు మధ్య ఘర్షణ

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దకాపు లేఅవుట్‌లో ఉన్న శ్రీనివాస గ్రాండ్ లాడ్జ్ లోయజమానులకు యాత్రికులకు మధ్య ఆదివారం ఘర్షణ చోటుచేసుకుంది. నీటి వద్ద వచ్చిన గొడవతో లాడ్జి యాత్రికులు. ధ్వంసం చేశారు. బెంగళూరు నుండి 8 మంది యాత్రికులు బృందం లాడ్జి లో 202,502 రెండు రూములు తీసుకున్నారు.ఉదయం ఐదు గంటలకు రూములను ఖాళీలు చేయాల్సి ఉండగా గంట ఆలస్యంగా చేశారు. యాత్రికులు మొదటగా అడ్వాన్స్ గా కట్టిన కొంత నగదు లో కొంత ఇవ్వాలని లాడ్జి సిబ్బంది అడిగారు. నీరు మీరు ఇవ్వటంలో ఆలస్యమైంది అందుకే లేట్ అయిందంటూ ఒకరి పై నొకరు దూషణలకు దిగి గుద్దులాట మొదలుపెట్టారు. యాత్రికులు లాడ్జి లోని రెండు డోర్ అద్దాలను,క్యాష్ టేబుల్, టీవీ, ప్రింటర్, దేవుడు ప్రతిమలను ధ్వంసం చేశారు. లాడ్జి యాజమాన్యం వివేక్ అనే వ్యక్తిపై సుత్తితో యాత్రికులు దాడి చేశారని అలాగే యాత్రికులలో ఆడవాళ్లు చెప్పులతోదాడి చేశారంటూ లాడ్జ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమది తప్పు లేదని సీసీ ఫుటేజ్ ని ఈస్ట్ పోలీసులకు యజమాని ఫిర్యాదు చేశారు. ఈస్ట్ పోలీసులు ఇరువురి వాదనలు విని విచారిస్తున్నారు..



## ఆంధ్రప్రదేశ్ లో అన్ని స్థానాలకు పోటీ చేస్తాం

### ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటేశ్వరరావు స్పష్టం

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ, పార్లమెంట్ స్థానాలన్నింటికీ తమ పార్టీ తరపున అన్ని స్థానాలకు పోటీ చేస్తామని ఆంధ్ర రాష్ట్ర సమితి ( ఏఆర్ఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు జె కోటేశ్వరరావు స్పష్టం చేశారు. పార్టీ తరపున ఈనెల 5 వ తేదీన గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలో ప్రారంభమైన " పేదవాడి గుండెచప్పుడు - ప్రజా ఎదుగుదల యాత్ర " ఆదివారం మధ్యాహ్నం చిత్తూరు నగరానికి చేరుకొంది. ఈ సందర్భంగా స్థానిక మురకంబట్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడారు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టం, కన్నీళ్లు, బాధ విలువ బాగా తెలుసన్నారు. ఈ నేపథ్యంలోనే పేద, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధిని కాంక్షించి గత ఏడాది అక్టోబర్ నెలలో ఏఆర్ఎస్ పార్టీ స్థాపించినట్లు వెల్లడించారు. తన 30 రోజుల యాత్ర వచ్చే నెల 5 వ తేదీతో ముగుస్తుందని, ఈ నేపథ్యంలో 4,500 కిలోమీటర్ల తన పయనంలో టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే 175 మంది ఎమ్మెల్యే స్థానాల అభ్యర్థులకు, 25 పార్లమెంటు స్థానాల అభ్యర్థులకు మంగళగిరిలో బి ఫారాలు అందిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు మూడు ప్రాంతాల చొప్పున మొత్తం 30 బహిరంగ సభలను నిర్వహిస్తామన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోలో ప్రధానంగా రాష్ట్ర రాజధానిలో ప్రతి డ్వాక్రా గ్రూపుకు 1000 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, అందులో ఏడు అంతస్తుల భవన నిర్మాణాలకు అనుమతి, రేషన్ కార్డు ఉన్న ప్రతి రైతుకు కొంత భూమిని మంజూరు చేసి, అందులో శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు నాటించడంతోపాటు పెంచి పది సంవత్సరాల్లో 10 కోట్ల రూపాయల ఆస్తిప రులను చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీలకు దపాల వారిగా ముఖ్యమంత్రి పదవులు ఇవ్వ డం, వృద్ధాప్య పింఛనుదారులకు ఇంటి వద్దనే పిం ఛన్ల పంపిణీ, అర్హులైన యువతకు 5 సంవత్సరాలలో ఒక కోటి ఉద్యోగాలు కల్పన, ఉ చిత విద్య, ఆరోగ్యం అమలు చేయడం గుంటూరు, మ ంగళగిరి, తాడేపల్లితో కలిపి విజయవాడ గ్రేటర్ అమరావతి ఏర్పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు ఒత్తిడి లేని పాలన చేయడం, భవన నిర్మాణాలు చేసే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను తీసుకునే వెసు లు బాటు కల్పించడంతో పాటు అర్హులైన జర్నలిస్టులకు నెలకు రూ 10 వేల గౌరవ వేతనం చెల్లించడం వంటి అంశాలు ఉంటాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఓటరూ ఒక ముఖ్యమంత్రిగా భావించి ఏఆంఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తమ ఏఆర్ఎస్ పార్టీని ఇదివరకే ఎన్నికల సంఘంలో రిజిస్టర్ చేయించామని, తాము కోరిన బస్సు గుర్తు కోసం వేచి చూస్తున్నామని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ తమకు వ్యతిరేకం కాదని, ప్రజల కోసం పనిచేయాలన్న తపన ఉన్న తనకు ప్రజల ఆశీస్సులు కావాలని ఆయన కోరారు. కాగా ఈ సమావేశంలో ఏఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పద్మ, పార్టీ మైనా రిటీ విభాగం రాష్ట్ర ధ్యక్షులు భాష పఠాన్ పాల్గొ న్నారు.

## సీబీఐ వలలో తిరుపతి రైల్వే ఉద్యోగులు



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** లంచం తీసుకుంటూ తిరుపతి రైల్వేలో ఎస్ఎస్ఈ (ఎలక్ట్రికల్) గంటా రామమోహన్ రావు, ఏడీఈఈ అప్పలరాజు సీబీఐకి పట్టుబడ్డారు. వీరిద్దరినీ శనివారం కర్నూలులోని సీబీఐ ప్రత్యేక న్యాయ స్థానంలో ప్రవేశపెట్టగా మార్చి ఒకటి వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. తిరుపతిలోని రైల్వే కోచ్లకు 750 వోల్టు విద్యుత్తు సరఫరా చేసేం దుకు మైసూరు చెందిన ఓ సంస్థ రూ.2. 56 కోట్లకు టెండరు దక్కించుకుంది. సంస్థ ప్రతినిధుల నుంచి పలు బిల్లుల చెల్లింపుకోసం రామమో హ న్ రావ్ రూ. 40వేలు అప్పలరాజు రూ.20వేలు తీసుకుంటుండగా సీబీఐ అధికారులు నేరుగా పట్టుకున్నారు.

మొదటిపేజీతరువాయి....

## శ్రీకాళహస్తిలో రాజకీయ ఎత్తుగడలు టిక్కెట్లు కోసం ఇక్కట్లు

రాజకీయ చైతన్యం కలిగిన శ్రీకాళహస్తిలో ఇలాంటి రాజకీయం మామూలే అని కొంతమంది అనుకుంటా ఉన్నారు. ఇరు పార్టీలలో ఇంకా ఎమ్మెల్యే టికెట్స్ ప్రకటించకపోవడంతో ఎవరి ఊహలు వాళ్ళవే, బిజెపి, జనసేన కూడా మాకే టికెట్స్ అని ప్రచారం నిర్వహిస్తున్నారు, ఏది ఏమైనా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయ ఎత్తుగడలో రోజురోజుకు మారుతున్నాయని తెలుస్తున్నది ఓటర్లు శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు నిచ్చే పార్టీలకు సహకరించాలని పలువురు మేధావులు కోరుతున్నారు

## ఉత్సాహంగా ఉల్లాసంగా జల్లికట్టు





**వెదురుకుప్పం, మేజర్ న్యూస్**

మండలంలోని కొమరగుంట పంచాయతీ పరిధిలోని సద్దికూళ్లపల్లి గ్రామంలో ఆదివారం జల్లికట్టు ఉత్సాహంగా-ఉల్లాసంగా జరిగింది. జల్లికట్టులో పాల్గొనడానికి చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర మండలాల నుండి జనం జల్లికట్టులో ఉత్సాహంగా పాల్గొన్నారు. జల్లికట్టులో పాల్గొనడానికి కోడెగిత్తలను యజమానులు ప్రత్యేకంగా ఆటోలలో తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామానికి మధ్యలో అల్లే ను ఏర్పాటు చేశారు. కోడెగిత్తలకు అందమైన చెక్క పట్టీలను కొమ్ములకు కట్టారు. మరికొన్నిటికి పెద్ద పెద్ద టవల్లు కట్టి అల్లే నుండి కోడెగిత్తలను జనం పైకి వదిలారు. జనాలను కోడెగిత్తలు చూడగానే పౌరుషం తో జనం పైకి పరుగులు తీసాయి. దీంతో గిత్తలను నిలువరించే ప్రయత్నం చేయడంలో కొంతమంది యువకులు బేజారు పడ్డారు. కొన్ని గిత్తలను నిలువరించి వాటికి అమర్చిన బహుమతులను చేజిక్కించుకున్నారు. జల్లికట్టుతో ఆ గ్రామం జనసంద్రంగా తయారైంది.









## కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ మాజీ ఎంఎల్ఏ సీకే బాబుకు ఆహ్వానం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ శాసనసభ్యులు సికె బాబుని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటిగారి భాస్కర్, పార్లమెంటు ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి, నలుగురు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆదివారం స్థానిక కట్టమంచిలోని సీకే బాబు నివాసంలో కలసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రావూరి పూర్ణచంద్రరావు, వరదరాజులన్న, అక్బర్, మహిళా అధ్యక్షురాలు చందు, రాణి యాదవ్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే సికే బాబుతో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

## మార్పు కోసం గ్లాసు గుర్తుకి ఓటు వేయండి,
## వినుత కోటాని ఆశీర్వదించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం, బహదూర్ పేట కుమ్మర వీధి, కుందేటి వారి వీధిలో నాయకులు నక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు, పెద్ద ఎత్తున వినుతకి జనసైనికులు పూల వర్షంతో స్వాగతం పలికారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్‌ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. స్ట్రీట్ లైట్లు , డ్రైనేజ్ కాలువల సమస్య, చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంఛార్జి తోట గణేష్, నాయకులు నక్కా ప్రసాద్, రఫీ, అఖిల్ సాయి, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, కవిత, లక్ష్మి, గాయత్రి, రాజ్య లక్ష్మి, పుష్ప, శారద, దుర్గ, పేట చంద్ర శేఖర్, రాజేష్, సురేష్, హేమంత్, ఉదయ్, చిన్న మునయ్య, వంశీ, నితీష్, జనసైనికులు దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## బోయకొండ కాదు... బంగారుకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** భక్తుల కల్పవల్లి బోయకొండపై వెలసియుండు శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగరాజ రెడ్డి కమిటీ సభ్యులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు భక్తులకు అందజేసి ఆలయంలో భక్తుల సౌకర్యాలు మౌలిక వసతుల ఏర్పాట్లు గూర్చి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. అనతి కాలం లోనె మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సలహా సూచనలు, సహకారంతో బోయకొండ నేడు బంగారు కొండగా కనపడు తున్నదని కర్ణాటక కోలార్‌కు చెందిన భక్తులు చైర్మన్‌కు తెలిపారు. రాను న్న వేసివి కాలాన్ని దృష్టిలో ఉంచు కొని ముందస్తుగా ఆలయానికి వచ్చే భక్తులకు, దేవస్థాన సిబ్బందికి చలి వేంద్రాలు ఏర్పాటు చేయవలసిందిగా, మరికొన్ని సూచనలు చైర్మన్ నాగరాజారెడ్డి ఈఓకి తెలిపారు. అనంతరం నేడు అమ్మవారి రాహు కాల అభిషేక పూజలో పాల్గొన్న ఉభయ దారులకు చైర్మన్ నాగరాజ రెడ్డి అభిషేక ప్రసాదం ఇచ్చి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ చంద్రమౌళి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన శిక్షగ్రంథాల జాతీయ సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేదభాష్య విభాగం ఆధ్వర్యంలో భారతీయ జ్ఞానపరంపరలో శిక్షగ్రంథాల గొప్పతనం అనే అంశంపై జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన సదస్సు ఆదివారం అన్నారావు సభాభవనంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగన్నాథ సంస్కృత విశ్వవిద్యాలయం, పూరి భూతపూర్వ వేదవిభాగం రిటైర్డ్ ప్రొ.దివాకర మహాపాత్ర విచ్చేసి భారతీయ జ్ఞానపరంపరలో ముఖ్యమైన వేదాలను అధ్యయనం చేయాలంటే శిక్షాగ్రంథాల జ్ఞానం అవసరమని తెలియజేశారు. స్వరప్రధానం వేదమని అందువల్ల స్వరోచ్చారణ చాలా నిబద్ధతతో చేయాలని, లేకపోతే అనర్థఫలం ప్రాప్తిస్తుందని వర్ణించారు. శిక్షాగ్రంథాలు స్వరవిషయంలో విశేషజ్ఞానాన్ని అందిస్తాయని వివరించారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు కె.తారకరామకుమారశర్మ మాట్లాడుతూ వేదాధ్యయనం చెయ్యాలంటే స్వర–అర్థ–వర్ణజ్ఞానం అవసరమని, ఆ జ్ఞానం శిక్షాగ్రంథాల ద్వారా సంపాదించవచ్చని వివరించారు. వేదవిశ్వవిద్యాలయంలో అధ్యాపన సందర్భంతో విద్యార్థులకు స్వర ఉచ్చారణపై విశేష అవధానమివ్వడం జరుగుతుందని, వారికి మంత్రోచ్చారణ సందర్భంలో ఈ స్వరవివేచనం చాలా ఉపయోగపడుతుందని వివరించారు. అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ టి.వి.రాఘవాచార్యులు మాట్లాడుతూ వేదంలోని విషయాలను సరళంగా, స్పష్టంగా తెలుసుకోవాలంటే శిక్షాగ్రంథాల జ్ఞానం అవసరమని, ఆ విషయాలన్నింటిని శిక్షాగ్రంథాలలో చక్కగా వర్ణించారని తెలియజేశారు. శిక్షాగ్రంథాలపై చర్చాగోష్టిని వేదభాష్యవిభాగం ద్వారా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. ఈ కార్యక్రమానికి వేదభాష్య విభాగం అధ్యక్షులు డా.నిరంజన మిశ్ర కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, విభిన్న విభాగాల ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం - మానవాళిని రక్షిద్దాం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మనిషి తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదించిన వనరులను అవసరానికి మించి వాడుకుంటున్నాడు. తన మేధో సంపత్తితో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రపంచవ్యాప్తంగా పలు పరిశ్రమలను నెలకొల్పుతున్నాడు. ఈ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో కోలుకోలేనంతగా వాతావరణం కలుషితమై, పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం అన్నీ కలుషిత మవుతున్నాయి. ఈ రకంగా, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన పురోగతి కూడా ప్రకృతి కాలుష్యానికి కారణమవుతోంది. కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో పరిమితికి మించి పెరగడం వల్ల క్రమంగా భూమండలం వేడెక్కుతోంది. అడవులు, జల వనరులు క్రమేపీ తగ్గిపోతున్నాయి. జంతుజాలం అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతోంది.

కాలుష్యం అనేది చాలా రకాలుగా ఉన్నా, వాయు కాలుష్యం, జలకాలుష్యం, శబ్ద కాలుష్యం గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. భారతీయ చింతనలో, వ్మాయంలో ప్రకృతికి ఆరాధనా భరితమైన స్థానం ఇవ్వబడింది. సర్వేజనః సుఖినో భవంతు అనడమే కాకుండా సర్వేపి సుఖినః సంతు అనికూడా చెప్పారు. అంటే మనుషులే కాకుండా సమస్త జీవులు కూడా సుఖంగా ఉండాలని అభిలషించారు. అదేవిధంగా ప్రకృతి లోని ప్రతి అణువుకు దైవత్వాన్ని అపాదించారు. అందుకే భూమికి శాంతి, నింగికి శాంతి, అంతరిక్షానికి శాంతి, అగ్నికి శాంతి, నీటికి శాంతి, దిక్కులకు శాంతి, ఓషధులకు శాంతి, చివరికి శాంతికే శాంతి కావాలని ఋగ్వేదంలో ఆకాంక్షించారు. వేల సంవత్సరాల క్రితం నుంచే ప్రకృతిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో అంతర్లీనంగా ఉన్నది. నేటికి మన దేశంలో చెట్టు, పుట్ట, రాయి, పాము మొదలగు వాటిని ఆరాధించడం చూస్తున్నాం. కొంతమంది దీనితో ఏకీభవించక పోవచ్చు. దీనిని మూఢ త్వంగా భావించవచ్చు. కానీ పర్యావరణ పరంగా మనిషితోపాటు, జీవరాసులన్నింటినీ పరిరక్షించడం ప్రకృతిని కాపాడటమే అవుతుంది. పరిసరాల కాలుష్యం నేడు మనిషి మనుగడకే ప్రమాదం కలిగించే స్థాయికి చేరుకున్నది. పరిశ్రమల నుంచి, వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని, భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవి. కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరిగిపోతున్నది. భూ గోళం అగ్ని గోళంగా మారుతోంది. ప్రస్తుతం ఉన్న రీతిలోనే వాతావరణ కాలుష్యం పెరిగితే ఈశతాబ్దపు అంతానికి భూతాపం 3.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగి ప్రళయ విలయాలు సంభవించి జీవుల మనుగడ కష్టమవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.వ్యర్థ పదార్థాలని, కలుషితాలని నది మురుగు వ్యవస్థల యొక్క ఉపరితలంలో పాలబో యడం, నాచు పేరుకుపోవటం వలన, వ్యర్థ జలాలను వదిలివెయ్యటం వలన, వ్యర్థాలు పేరుకుపోవటం వలన జలకాలుష్యం ఏర్పడుతోంది. దీనివల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు ఇన్నిన్ని కావు. ఇక వాహనాల రొద, యంత్రాల ధ్వని, వల్ల ధ్వని కాలుష్యం ఏర్పడుతోంది.ధ్వని కాలుష్యం వల్ల వినికిడి శక్తి కోల్పోవడం, ఒత్తిడి, నిద్రాభంగం, మొదలైన సమ స్యలు ఎదురవుతున్నాయి. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యా ప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించ టానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి వివిధ చట్టాలను అమలుచేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య భూతాన్ని తరిమివేయడానికి పలు చట్టాలను రూపొందించి అమలుచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అడవులను, పర్యావారణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతోపాటు, అతిముఖ్యమైన పర్యావారణాన్ని రక్షించేందుకు మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణ చేపడుతోంది.



ఈ కార్యక్రమంలో ప్రజలను కూడా పెద్దఎత్తున భాగస్వాములను చేస్తోంది.జల కాలుష్యం, వాయుకాలుష్యం నివారించడం, నియంత్రించడానికి, హానికర వ్యర్థ పదార్థాల తరలింపు, నిర్వహణకు, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, నిర్మాణ, కూల్చివేతల వ్యర్థాల నిర్వహణ,ఈ– వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన చట్టాలు, నిబంధనలను కఠినతరంగా అమలు పరుస్తోంది. శబ్దకాలుష్యాన్ని క్రమబద్ధీకరించడానికి, నియంత్రించడానికి సంబంధించిన చట్టాలను కూడా అమలుచేస్తోంది.రాష్ట్రంలో పరిశ్రమల కాలుష్యంపై నిఘామొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి ఎరుపు, నారింజ, ఆకుపచ్చ, తెలుపు పరిశ్రమలుగా వర్గీకరించింది. అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లేవాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లేవాటిని ఆకుపచ్చవర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. తెలుపు వర్గంలోని పరిశ్రమలు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలినుంచి అనుమతి పత్రాలేవీ పొందనవసరం లేదు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జాతీయ జలనాణ్యతా పరిశీలన కార్యక్రమంలో భాగంగా నదులు, ఉపనదులు, సరస్సులు, చెరువులు, భూగర్భ జలాలు, మురికి కాల్వలను పరిశీలించడం జరుగుతుతోంది. జాతీయ పరిసర వాయు నాణ్యతా పరిశీలనా కార్యక్రమం, రాష్ట్ర పరిసర వాయు నాణ్యతా పరిశీలనా కార్యక్రమం, నిరంతర వాయు నాణ్యతా పరిశీలనా కేంద్రం కింద రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఎప్పటికప్పుడు వాయుకాలుష్యాన్ని పరిశీలిస్తోంది. దీనితోపాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహనను పెంచేందుకు కూడా కాలుష్య నియంత్రణ మండలి పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది.వాహన కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, పారిశ్రామిక కాలుష్యంపై ప్రభుత్వం చేస్తున్న ఈ కృషికి తోడుగా ప్రజలు కూడా అవగాహనతో మసలుకోవాలి.



## సిద్ధం సభకు హాజరైన మండల నాయకులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లాలో సీఎం సభకు కార్వేటినగరం మండల నాయకులు ఎంపీపీ లతా బాలాజీ కలిసి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అధికారంలో చేపట్టిందని చాలా పథకాలన్నీ అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి టీడీపీ నేతల ఆర్థిక సాయం

**శాంతిపురం మేజర్ న్యూస్:** కెనమాకులపల్లి పంచాయతీ వెంకటెపల్లి గ్రామంలో మాజీ వార్డ్ నెంబర్ శంకరప్ప తల్లి వెంకటలక్ష్మి అమ్మ మరియు కర్లగట్ట గ్రామ పంచాయతీ వెంకటాపురం గ్రామంలో తమ్మన్న భార్య చిన్నమ్మ చనిపోవడం జరిగినది. వారి కుటుంబాలకు టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మట్టి ఖర్చులు గాను పదివేల రూపాయలు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అందించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం పార్టీ ఇంచార్జ్ మునిరత్నం, టిడిపి నాయకులు గిరిధర్, చంద్ర, రుద్రప్ప,రమేష్ మని, గోపి, నాగరాజు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని పాలిటెక్నిక్ విద్యార్థిని మృతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీవెంకటేశ్వర అగ్రికల్చర్ యూనివర్సిటీ లోని ప్రియదర్శిని హాస్టల్లో ఆదివారం పాలిటెక్నిక్ విద్యార్థిని ఉరేసుకు ఆత్మహత్య చేసుకుంది. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై అరుణ తెలిపిన వివరాల మేరకు చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం వేణుగోపాలపురంకు చెందిన విద్యార్థి పి శశి (17) తిరుపతి పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టుగా ప్రచారంలో ఉంది. ఘటనస్థలికి ప్రిన్సిపాల్ వి.రమణ చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం నుండి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయాకు తరలించారు. విద్యార్థిని శశి మృతి పట్ల విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ సంఘటనపై స్పందించిన ఏఐఎస్ఎఫ్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రియదర్శిని హాస్టల్ ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ వార్డెన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే హాస్టల్ వార్డెన్ భారతిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి డిమాండ్ చేశారు. విద్యార్థిని శశి మృతికి హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యమే కారణమని ఏఐఎస్ఎఫ్ నాయకులు నినదించారు. విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవలసిన హాస్టల్ వార్డెన్ విద్యార్థుల మానసిక పరిస్థితితోపాటు, వారి ప్రవర్తనపై కూడా నిఘా ఉంచి ఉంటే నిండు ప్రాణం పోయేది కాదన్నారు. విద్యార్థిని ఆత్మహత్య నేపథ్యంలో కళాశాలలో సిసి ఫుటేజీలు బయటపెట్టాలని డిమాండ్ చేయగా, శనివారం నుండే పనిచేయడం లేదని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో బహిర్గత పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మృతి చెందిన విద్యార్థిని శశికు న్యాయం జరిగే వరకు పోరాడుతామని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లు నవీన్, ప్రవీణ్, హరికృష్ణ, చంద్రనాయక్, సురేష్, తేజ పాల్గొన్నారు.



# మైదానం కోసం హైకోర్టును ఆశ్రయిస్తా

– పూర్వవిద్యార్థుల సంఘం కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్వి హైస్కూల్ క్రీడా మైదానంలో కట్టడాలను నిలిపేందుకు హైకోర్టును ఆశ్రయిస్తామని ఎస్వీ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ చెప్పారు. మైదానం సాధన లక్ష్యంగా ఆదివారం అంబేద్కర్ భవన్లో ఎస్వీ హై స్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం కన్వీనర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎస్వీ హై స్కూల్ క్రీడా మైదానం చరిత్ర కల్గిన ప్రదేశం అని, ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత స్థానంలో ఉంచిన ఘనత ఈ మైదానికే దక్కుతుందని తెలిపారు. దీనిపై రాబోయే రోజులలో మైదానంలో కట్టడాల నిలిపివేతపై కోర్టులో స్టే తెచ్చేందుకు పిల్ వేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో క్రీడా మైదానం కోసం ఉధృతంగా నిరసన కార్యక్రమాలకు రూపాలల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ హై స్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు తోట లక్ష్మీనారాయణ, కడప రమేష్, ఖాసీం, దేవరాజులు, శ్రీనివాసులు, చిరంజీవి, ప్రతాప్, అంబెడ్కర్ భవన్ కోశాధికారి మురళి, సేవసైనికే దళ్ బాంబినో చంద్ర, రామారావు పాల్గొన్నారు.

# నిజాలు రాస్తే విలేకరిపై నిందలు వేస్తారా?




**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామ పంచాయతీ నందు ఏడు పల్లెలు కలవు.అందులో ఎక్కడ కావాలన్నా మీరు పైసలిస్తే అసైన్ మెంట్ భూమైనా? సెటిల్ మెంట్ భూమైనా? మీ పేరున వెబ్ ల్యాండ్ లో మార్చేస్తాం,దానికి తగినట్లు రికార్డులు సృష్టిస్తాం. వివరాలు ఇలా ఉన్నాయి... చారాల గ్రామ పంచాయతీ జంగాల పల్లికి చెందిన వెంకటప్ప కుమారుడు అగ్గిదేవర రమేష్ అనునిత్యం గ్రామరెవిన్యూ అధికారి సిద్దయ్య ను మామా మామ అంటూ పిలుచుకుంటూ గ్రామం లో గల కొందరి అసైన్ మెంట్ భూములను,కొందరి సెటిల్ మెంట్ భూములను గుట్టుచప్పుడు కాకుండా ఎవరికి అనుమానం రాకుండా ఎక్కువ మొత్తం లో కాకుండా ఐదు సెంట్లు,పదిసెంట్లు ఇలా దాదాపు పది నుంచి పదిహేను మంది కి సంబందించిన భూములను గ్రామ రెవిన్యూ అధికారి, 1బిలు వెంకటప్ప కుమారుడు అగ్గిదేవర రమేష్ ,అగ్గిదేవర వెంకటప్ప,అగ్గిదేవర తులసి పేరున వచ్చేవిధముగా చేసేశారు.ఐతే గ్రామ రెవిన్యూ అధికారి మ్యూటేషన్ పెట్టడం ,అన్నీ కరెక్టుగా ఉన్నాయని తహశీల్దార్ వారికి రెకమెండ్ చెయ్యడం ప్రస్తుతం తాహాశిల్దార్ ఎన్నికల హడావుడిలో ఉండి సంతకాలు చెయ్యడం ,కంప్యూటర్ ఆపరేటర్ డిజిటల్ సిగ్నేచర్ పెట్టించడం ఇలా ఒకరి పేరున గల భూమి ఇంకొక్కరి పేరున మారడం సునాయాసంగా జరుగుతున్నాయి కాబట్టి అమాయకుల భూములను మార్చడమే ప్రధానం గా చేసుకుని వి.ఆర్.ఓ సిద్దయ్య ఈ తతంగం అంతా నడిపాడు అంతే కాదండోయ్ ఒక రిటర్డ్ మహిళా ఉపాధ్యాయురాలు సరళ కుమారికి చెందిన భూములు సైతం వాళ్ళకు భాగపరిష్కరం ద్వారా వచ్చిన భూములను సైతం అక్కడ రెండు సెంట్లు,ఇంకోచోట మూడు సెంట్లు ఇలా చాలా చోట్ల సదరు మహిళా ఉపాధ్యాయురాలి భూములను కూడా మార్చడం జరిగింది.ఆవిడ వయస్సు పై బడి కార్యాలయాల చుట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతుంది.ఒకే ఇంట్లో భార్య పేరున అసైన్ మెంట్ భూమి,భర్త పేరున అసైన్ మెంట్ భూమి,తండ్రి పేరున అసైన్ మెంట్ భూమి ఇది ఎలా సాధ్యం.అసైన్ మెంట్ ఆక్ట్ ప్రకారం ఒక కుటుంబం లో భార్య ,భర్త లకు భూములు ఇవ్వకూడదు.అంతే కాదండోయ్ ఎవరి పేరున భూములు ఉంటే వారి పేరున అసైన్ మెంట్ భూములు ఇవ్వకూడదు.ఇక్కడ అలా కాదండోయ్ అతను వడ్డిలకు అప్పులిస్తున్ననూ అతడు బిపియల్ కుటుంబానికి చెందినట్లే అతనికి అసైన్ మెంట్ భూములు మంజూరీ చేస్తున్న వి.ఆర్.ఓ.గ్రామానికి ఎక్కడి నుండో వలసలు వచ్చి ఇక్కడ ఎవరిదైనా ఆధార్ కార్డు పెట్టి ఆధార్ కార్డు మార్చుకుంటే వారు పైసలిస్తే రేషన్ కార్డు మంజూరీ చేస్తాడు.ఇదే గ్రామం లో పుట్టి,ఇక్కడే పెరిగిన వాళ్ళకు సవా లక్ష అడ్డంకులు చూపిస్తాడు.జగనన్న ఇంటి నిర్మాణానికి పట్టా కావాలంటే పదివేలు ఇవ్వాల్సిందే. అంతే కాదండోయ్ ఇతను వి.ఆర్.ఓ గా చార్జ్ తీసుకున్నప్పటి నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఓదుల పేట,జంగాలపల్లి,చారాల నందు ఎన్నో చింతచెట్లు నరివేయించడం జరిగింది.అంతే కాకుండా చింత చెట్లను సైతం నరికివేశారు..అంతే కాకుండా భూముల విషయం లో అవకతవకలు జరిగినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇతనికి పూటుగా మద్యం సేవించడానికి డబ్బులిస్తే చెరువులను సైతం ఆక్రమించుకోవచ్చును,చెరువులలో సైతం అక్రమంగా మట్టి తరలించవచ్చును.ప్రభుత్వ డ్రైనేజిని ఒక నాయకుడు పూడ్చివేసి దానిపైన ప్రహరీ నిర్మించాడని సచివాలయానికి పిర్యాదు వస్తే ఆ స్థలం గ్రామపంచాయతీకి చెందినదా ?కాదా ? అని తేల్చలేక అవతలి వ్యక్తి కి సరెండరై గత సంవత్సర కాలం నుండి ఈ సమస్యను నాన్చుతున్నాడు. ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని ప్రముఖ దినపత్రిక విలేకరి విఆర్ఓను వివరణ అడగాలని చరవాణి లో సంప్రదించగా నన్ను విలేకరి బెధిరిస్తున్నాడని వి.ఆర్.ఓ అగ్గిదేవర రమేష్కు తెలియజేశాడు.అగ్గిదేవర రమేష్ ఈ విషయం పై స్థానిక దినపత్రిక విలేకరిని బెదిరించడం జరిగింది.స్థానిక దినపత్రిక విలేకరి తమ ఉన్నతాధికారులతో సంప్రధించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశాడు.వెబ్ ల్యాండ్ ద్వారా 1బి లు చేసిన వి.ఆర్.ఓ వెంకటప్ప కుమారుడు,అగ్గిదేవర రమేష్ సదరు భూములను తాహాశిల్దార్ వారు రివర్స్ చేస్తుంటే వీరివద్ద నిజమైన పత్రాలు ఉంటే గనుక ఎందుకు ఆక్షేపణ చేయరు.వెంకటప్ప కుమారుడు అగ్గిదేవర రమేష్ వద్ద కొనుగోలు దస్తావేజులు ఉన్నాయి అంటున్నారు వాటిని భహిర్గతం చేయ్యాల్సిన అవసరంఉంది..వాటికి సంబందించిన ఈ.సి లు భహిర్గతం భహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,వి.ఆర్.ఓ దస్తావేజులు ,ఈ.సి లు లేకుండా ఎలా మ్యూటేషన్ పక్రియ చేస్తారని,మామా....మామ అంటూ మందు...మందులు పోయిస్తే ఏమైనా చేస్తారా అంటూ ప్రజలు గుసగుస లాడుచున్నారు. వి.ఆర్.ఓగా చార్జ్ తీసుకున్నప్పటి నుండి ఇలాంటి అక్రమాలకు తావిస్తూ,అక్రమార్కులను పెంచి పోషిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.ఈవిధముగా వార్తరాశాడని వెంకటప్ప కుమారుడు అగ్గిదేవర రమేష్ వార్తరాయకుండా ఉండాలంటే ఐదువేలు ఇచ్చామని,చింతచెట్లు కోయడానికి ఐదువేలు ఇచ్చారని తిరుపతి కి వెళ్ళి అక్కడ విలేకర్లకు చెప్పడం జరిగింది.సదరు విలేకరి ఉత్తరాది హరిప్రసాద్ కు ఫోన్ చేసి అడగడం జరిగింది.ఆవిషయమై ఉత్తరాది హరిప్రసాద్ వెంకటప్ప కుమారుడు రమేష్ ను అడుగగా నాకేం సంబందంలేదని అంతా వి.ఆర్.ఓ నే చేస్తున్నాడని,రమేష్ అన్నాడు.వి.ఆర్.ఓ ను అడగ్గా నీ దిక్కున్న చోట చెప్పుకో నువ్వు మళ్ళీ వార్త రాయి నీ అంతుచూస్తామంటూ వి.ఆర్.ఓ అంటున్నాడు..ఈ చింతచెట్లు నరికివేసిన విషయం నాలుగైదు నెలల క్రితం జరిగింది.భూ వ్యవహారాలకు సంబందించి జనవరి 25 న జరిగింది.ఇలా నిజాలురాస్తే నిందలు మోపడం ఏమి బాగలేదని ఈ విషయం పైన సోమవారం జిల్లా కలెక్టర్ ను,యస్పి ని కలసి పిర్యాదు చేయనున్నట్లు ఉత్తరాది హరిప్రసాద్ అన్నారు.



# కమలం పువ్వుకు ఓటేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో పాత నాయుడుపేట రోడ్డు 4 వవార్డు బిజెపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి బిజెపి కమలం గుర్తు పై వోట్లు వెసి గెలిపించాలని మోదీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు. బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జివి అమర్‌నాథ్. పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు యాదవ్, సుబ్రహ్మణ్యం పుణ్యం డిల్లీ కుమార్. ఓబిసి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆరు దశాబ్దాల పురోహిత సేవలకు ఘన సత్కారం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని గోదారి పద్మనాభయ్య(82),తన 18 వ ఏట నుండి పురోహిత, అర్చక,సిద్ధాంతిగా విశిష్టమైన సేవలు అందించి, తనదైన ముద్ర వేసుకున్నారు. వారి సేవలకు ఆంధ్రప్రదేశ్ దేవ బ్రాహ్మణ(దేవాంగ) పురోహిత, అర్చక, పండిత పరిషత్ నుండి ఆదివారం ఘనంగా సత్కరించారు. వారి సహ ధర్మపత్ని సమేతంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దేవాంగ సమాఖ్య ఏపీ మీడియా ఇంచార్జి, పరిషత్ సభ్యులు గుత్తి త్యాగరాజు, పరిషత్ కార్యవర్గ సభ్యులు బొప్పన మోహన్ బాబు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ పరిషత్ అందించిన జ్ఞాపిక, సత్కారం తనకు మధురానుభూతిని కలిగించిందని, మన భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను భావి తరాలకు అందివ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.సమాజంలో మానవీయ విలువలు పెంపొందడానికి, కుటుంబం బాంధవ్యాలు బలపడడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

# రామలింగాపురం పుట్టాలమ్మ సేవలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కామేష్ యాదవ్ రామలింగాపురం పుట్టాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, మాజీ ఎమ్మెల్యే కుమారుడు సత్రవాడ ప్రవీణ్, తొట్టంబేడు మండలం పార్టీ అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, అన్నదాత జగన్నాథం నాయుడు, అంజూరు సుధా, తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్పందనను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ కమి షనర్, స్పందన ను సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుండి 11 వరకు డయల్ యువర్ కమీషనర్ 0877-2227208 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియజేయవచ్చని సూచించారు. అలాగే 11 నుంచి 12 గంట వరకు జరిగే స్పందనలో ప్రజలు నేరుగా వచ్చి తమ పిర్యాదులు, అర్జీలు అందించవచ్చని తెలిపారు. ఈ స్పందనలో ప్రజల సమస్యల ను తెలుసుకుని పరిష్కరిస్తారని, కావున స్పందన కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మొదటి సంఘం సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వై వి రమణయ్య గౌరవాధ్యక్షులు పిల్లారి బత్తినయ్య, ఎస్ అంకయ్య, జి రాజేంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఏ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బి గోవిందస్వామి, ఉపాధ్యక్షులుగా టి వెంకటరత్నం, కేనాగరాజు, కె.వి సుబ్రహ్మణ్యం, ప్రచార కార్యదర్శిగా ఆర్ సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి నియోజకవర్గం యువత అధ్యక్షులుగా ఆకుల గురుమూర్తి, పట్టణ అధ్యక్షులుగా కోనేటి అయ్యప్ప, అధికార ప్రతినిధి జి రాజా, జాయింట్ సెక్రటరీ లు కే ఈశ్వర్, ఎస్ సతీష్, నరేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు పి తిరుపాల్, బి అయ్యప్ప, జి కోటి కే సురేంద్ర, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్లుగా శేఖర్, గురవయ్య, గౌరవ సలహాదారులుగా టి కోటేశ్వరరావు కె రాధాకృష్ణయ్య, చిట్టేటి చిన్న, పి సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా దేశయ్య, రాజేంద్ర, పెంచలయ్య, అశ్వద్ధామ, ముని, వెంకటేశ్వర్లు, బాలసుబ్రమణ్యం, లని నియమిస్తూ ముదిరాజ్ సంఘ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు వై వి రమణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్మించబోవు ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి గాను తాను తొలి విరాళంగా ఈరోజు 5 లక్షల రూపాయల చెక్కును కమిటీ సభ్యులు అందజేశారు, ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఈ సంఘం రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని రానున్న కాలంలో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని 20వేల పైలుకు ముదిరాజ్ జనాభా ఉన్న ఈ నియోజక వర్గంలో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని నామినేటెడ్ పదవుల్లో ముది రాజులు నియమించాలని ప్రత్యక్ష రాజకీయ పదవులను ముదిరాజుల కు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన వివిధ రాజకీయ పార్టీలను కోరారు ముదిరాజులందరును ఐక్యం చేసి వారికి ఎటువంటి సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు ముదిరాజులకు ఏ సమస్య వచ్చి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 2023 24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 550 మార్కులు పైన వచ్చిన ముదిరాజ్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు, ముందు ముందు మండల కమిటీలు గ్రామ కమిటీలను నియమించి సంఘ బలోపేతానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాప్తాడుకు తరలిన వైకాపా మండల నాయకులు



**ఐరాల, మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం నిర్వహించిన సిద్ధం ముగింపు సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైకాపా మేనిఫెస్టో విడుదల చేయు సందర్భంగా ఐరాల మండలం నుంచి భారీ సంఖ్యలో వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ఈమేరకు కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్‌రెడ్డి, ఆధ్వర్యంలో కాణిపాకం మాజీ సర్పంచ్ ఎల్. గోపినాధన్, చిగరపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సురేష్, కాణిపాకం సచివాలయం కన్వీనర్ సుబ్రమణ్యం, మూర్తి, దేవేంద్ర, చిన్నయ్య సంతోష్ సిద్దయ్య, విజయ్ తదితరులు తరలి వెళ్లారు. అదేవిధంగా ఐరాల మండల వైకాపా కన్వీనర్ పి.చంద్ర శేఖర్ రెడ్డి (బుజ్జిరెడ్డి) ఆధ్వర్యంలో ప్రభాకర్ రెడ్డి, రాజేష్ రెడ్డిలతోపాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తరలి వెళ్ళినారు.

# బీజేపీలో చేరిన ఆరూరు యువకులు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** స్థానిక బీజేపీ మండల అధ్యక్షుడు ముని ప్రతాప్, మాజీ ఎంపీటీసీ బందారు మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఆరూరు గ్రామానికి చెందిన యువకులు బీజేపీలో చేరారు.దినేష్, శంకర్, ముకుంద, బాబు, శిబిరాజ్, దివాకర్, రగువరన్, రంజిత్, శ్యామ్, శక్తి వేల్ తో పాటు మరికొంతమంది యువకులకు ఆదివారం మునిప్రతాప్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయ సాధనకోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ భవిష్యత్తులో బీజేపీ పార్టీ స్థానికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత మందిని పార్టీలోకి ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో ఓబీసీ మోర్చా నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



# అంకితభావంతో ప్రజాసేవ

**తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

తిరుపతి రూరల్, రాష్ట్రంలో వాలంటీర్లు దేవుడు రూపంలో ప్రజలకు సేవ చేస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రూపొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయడంలో వాలంటీర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. అంకితభావంతో ప్రజా సేవకు సంకల్పిస్తుండటం అభినందనీయమన్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు వారధిగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఆదివారం ఎస్వీ ఆడిటోరియం వేదికగా 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో 2,010 మంది వాలంటీర్లతో ఎస్వీ ఆడిటోరియం కిక్కిరిసింది. 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రతి ఒక్క వాలంటీర్ కు సేవా మిత్ర పురస్కారం స్వయంగా అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. హాట్ బాక్స్, డిన్నర్ సెట్ ను బహుమానంగా అందజేశారు. అంతకుముందు ప్రతి ఒక్క వాలంటీర్ ను పేరు పేరున పలకరించారు. వారికి వినమ్రంగా నమస్కరించి అభిమానం చాటుకున్నారు. తుడా వీసీ వెంకట నారాయణ, డీఎల్ డీవో సుశీలాదేవి, ఆరు మండలాలకు చెందిన ఎంపిడిఓ లు హాజరయ్యారు.



# పాపా నాయుడు పేట అభివృద్ధికి కృషి

## - శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** గడపగడపకు మన వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట గ్రామంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంకి ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పలికారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని మహిళలు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి చంద్ర, సర్పంచ్ లలితా కరుణాకర్, ఎంపీటీసీ ముని రాజా,ఎక్స్ సర్పంచ్ తంబా సుబ్రహ్మణ్యం, గోవిందస్వామి మోదిలి, ఉపసర్పంచ్ పసుపులేటి సురేష్, సుబ్బరాయ శెట్టి,శంకర్ నాయుడు, ముని రామయ్య, జయరాం, బండారాజా, నాటం చంద్ర, పితయి రామకృష్ణ, రోశయ్య, శివ, ఢిల్లీ, బాలసుబ్రమణ్యం తదితరులు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గున్నేరి కిషోర్ రెడ్డి, కునాటి రమణయ్య యాదవ్, బతిశెట్టి, జనార్దన్ రెడ్డి, జనార్దన్ యాదవ్, నాగార్జున రెడ్డి, మునిరత్నం రెడ్డి, రమేష్, శేఖర్ రెడ్డి, శేఖర్ రాజు, కుమార్ రెడ్డి, అంబేద్కర్ కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, మస్తాన్, ఈశ్వర్,గోపి రాయల్, శివయ్య సర్పంచ్, కిరణ్, మునిరత్నం రెడ్డి, ముని కృష్ణారెడ్డి, దాము రెడ్డి, శివ, లోకనాథరెడ్డి, చంద్రశేఖర్ పరమాలపల్లి, రాజేశ్వరమ్మ, సురేఖ, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, రాంబత్తయ్య, మల్ళీ, సుబ్రహ్మణ్యం, రవి యాదవ్, కరిముల్లా, భాస్కర్ రెడ్డి, కేశవరెడ్డి, మై రామాయ, తోకల సుబ్రమణ్యం, సుధ, రాజ, సురేష్, ఈశ్వర, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయునిపై దాడి.. హేయ మైన చర్య

## - జిల్లా తెలుగు దేశం నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సమాజం అభ్యున్నతి కోసం నిస్వార్ధంగా అహర్నిశలు శ్రమించే పాత్రికేయునిపై వైసిపి కార్యకర్తలు విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లో సిద్దం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తున్న సమయంలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ తన విది లో భాగంగా ఫోటోలు తీస్తున్న సందర్భంలో వైసిపి కార్యకర్తలు అతనిపై విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్యాన్ని తెలుగుదేశం నాయకులు అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా రంగానికి ఉన్న స్వేచ్ఛను కాలరాయడం వైసిపి పార్టీ దురాగతానికి నిదర్శనమని తెలిపారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాని, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, ఎస్సీ సెల్ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ముత్తుకూరు మేషాక్, ఎన్ మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సీకే బాబు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఏటా రజక కులస్థుల ఆరాధ్య దైవం వీరభద్ర స్వామికి నిర్వహించే మైలారు పండుగ సందర్బంగా స్థానిక మిట్టూరులోని గంగినేని చెరువు వద్ద ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం పెద్దలు సీకే బాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున రజక కులస్థులు, సీకే.బాబు అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు.



వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబుతో రజక సంఘం నాయకులు

# తిరుపతి పుట్టినరోజును ఘనంగా జరుపుకుందాం

## : ఎమ్మెల్యే భూమన పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో ఏ నగరానికి లేని ఖ్యాతిని రామానుజాచార్యులు తిరుపతి నగరానికి అందించారని, పురాణాల ప్రకారం 1130వ సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన దివ్య ముహూర్తంలో రామానుజాచార్యులు తిరుపతి పుట్టినరోజును నిర్ణయించారని, తిరుపతి పుట్టినరోజును భావితరాల వారు కూడా నిర్వహించుకునేలా ప్రచారం జరగాలని తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి పుట్టినరోజుకు సంబంధించిన కరపత్రాలను నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, వైసిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు పాలగిరి ప్రతాపరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డిలతో కలసి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో మన సంప్రదాయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



కాలగర్భంలో కలిసిపోయిన ఎన్నో నగరాలకు ఇలాంటి అరుదైన ఖ్యాతి దక్కలేదని, తిరుపతి నగరానికి జరిగే 894వ పుట్టినరోజును తిరుపతి పుర ప్రజలతో పాటు, తిరుపతికి వచ్చే యాత్రికులకు అవగతం అయ్యేలా కార్యక్రమాల నిర్వహణ టిటిడి, తిరుపతి నగరపాలక సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి పుట్టినరోజుకు ప్రతీకగా ప్రతి రోజు శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో సంస్కృతంలో వేద పండితులు వేదాలు ఆలపిస్తారన్నారు.

# వైఎస్సార్ పార్టీ గెలుపునకు కృషి చేయండి

## - వైఎస్ఆర్ పార్టీ మహిళ నేత బియ్యపు వాణిరెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి భార్య బియ్యపు వాణి రెడ్డి తొట్టంబేడు మండలం, కొత్తకండ్రిగ, విరుపాక్షిపురం కాలనీ, విరుపాక్షిపురం గ్రామం, మిట్ట ఇల్లు, గుండెలిగుంట గ్రామంలోప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేక మవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధు సూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ పార్టీని ఆదరించి శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులుగా గెలిపించాలని కోరారు, బియ్యపు శ్రీవాణి రెడ్డికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీటీసీ గురుస్వామి నాయుడు, కన్వీనర్ రవిబాబు, రంగయ్య, చెంగల్రాయులు రెడ్డి, వెంటయ్య యాదవ్, గురవయ్య యాదవ్, మిట్ట భాస్కర్ రెడ్డి, అర్జున్ రెడ్డి, ధర్మ రెడ్డి, మని, చలపతి, చైర్మన్ మణి నాయుడు, కోవి చంద్రయ్య నాయుడు రఘురాం, అలంకరయ్య, మునికృష్ణ, పెంచులయ్య, మధు రెడ్డి, రాజేంద్ర వెంకటేష్, ప్రసాద్, విజయ్,వెంగల్ రావు, ప్రసాద్ మురళి, తిరుపాల్ సీతయ్య, రాజయ్య, వెంకటరమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తకు పాల్గొన్నారు.



### వాయు లింగేశ్వరాలయాన్ని పరిశీలించిన

# ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత

## - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అతి పురాతనమైన వాయు లింగేశ్వర దివ్య క్షేత్రా దేవాలయంలో గత వర్షాకాలంలో అధిక లీకేజీలను కారణంగా ఈ లీకేజీలు అరికట్టడానికి పూణేకి చెందిన ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత బి వెంకటేశ్వరరావు సొంత నిధులతో లీకేజీలకు అరికట్టడానికి చర్యలు చేపట్టారు. పూణేకి చెందిన దేశంలోని ఆర్కాలజిస్ట్ డిపార్ట్మెంట్ ఐటి నిపుణులు జంబవత్తు ఆధ్వర్యంలో నిపుణులు పరిశీలించారు. ఈ పరిశీలనలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వ రావు దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవ స్థానానికి ఉత్తరా దేవి చారిట బుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ అధినేత బి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు . అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో గత వర్షాకాలంలో దేవాలయం లోపల అంతట అధికంగా లీకేజీలు ఏర్ప డింది ఆ లీకేజీలు నియంత్రణకు దేవస్థానమే నిధులు మంజూరు చేయాల్సిందిగా పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశారు. పూ ణేకి చెందిన ఉత్తరా దేవి చారిటబుల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల 60 లక్షల సొంత నిధులతో పురాతనమైన దేవాలయాలు కాపాడే పద్ధతిలో కాంక్రీట్ సిస్టం కాకుండా స్ఫటిక బెల్లం, గళ్ళ సున్నము, కరక్కాయ, శురికి, మెత్తటి ఇసుక వీటి మిశ్రమతో ఈనెల



18వ తేదీ పనులును ప్రారంభించడం దానికీ కూడా సిద్ధమయ్యి పూణేకి చెందిన నిపుణులు కూడా పంపిం చడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వారి పరిశీలన కూడా లీకేజీ నియంత్రణకు కావాల్సిన చర్యలు ఏ విధంగా చేపట్టాలని పరిశీలించినారు. అదేవిధంగా గతంలో వారు కూడా అనేక పురాతనమైన దేవాలయాలు కూడా పునరుద్దించినారు కాబట్టి వారికి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలగా లీకేజీ నియంత్రణ పను లు నిలిచిపోతా ఉంటే ఈ యొక్క కార్యక్రమానికి మునిరత్నం రెడ్డి అనే మిత్రుడు ద్వారా ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ లీకేజీలు నియంత్రణ పూర్తి అయితే ఇంకా వంద సంవత్సరాలు వంకు ఎటువంటి లీకేజీలు ఉండదు మన దేవస్థానం కూడా పటిష్టంగా ఉంటుందని అన్నారు. అతి తొందరలోనే కార్యక్రమాన్ని పూర్తిచేసి ఆరు నెలలు కాలంలో పూర్తిగా దేవస్థానం పైభాగం మొత్తం లీకేజీల పనులు జరుగుతాయని తెలిపారు. అందుకు దాదాపు 6 ఇంచులు వేస్ట్ మెటీరి యల్ అన్నిటిని కూడా తొలగించి పనులను చేపడుతున్నారు. ఈశాన్యంలో పూజలు జరిపి నైరుతి దిక్కున స్టార్ట్ చేసే విధంగా ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం శాఖ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూకరత్నమ్మ ఏఈఓ ధనపాల్, ఏఈ శివ కిషోర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, బాలాజీ, పూణేకి చెందిన నిపుణులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో సిద్ధం!

## బహిరంగ సభ దృశ్యమాలిక













